# జిల్లాలో ఇంతవరకు 93 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ



**ఏలూరు,మేజర్ న్యూస్:** నేటి వరకు 93 శాతం ఓటర్లకు ఓటరు స్లిప్పులు(ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పు) పంపిణీ జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఓటరు స్లిప్పులో క్యూ ఆర్ కోడ్ ఉందని తెలిపారు. జిల్లాలో 16,37,430 మంది ఓటర్లకు గాను ఇప్పటి వరకు 15,21,928 మంది ఓటర్లకు క్యూ ఆర్ కోడ్ లతో కూడిన ఓటరు స్లిప్పులను సంబంధిత బిఎల్ఓల ద్వారా పంపిణీ చేశారన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 2,06,437 మంది ఓటర్లకు గాను 2,03,658 మందికి,చింతలపూడి నియోజకవర్గంలో 2,73,069 మందికి గాను 2,63,537 మందికి, పోలవరం నియోజకవర్గంలో 2,53,981 మందికి గాను 2,39,876 మందికి, ఏలూరు నియోజకవర్గంలో 2,35,345 మందికి గాను 2,21,324 మందికి, నూజివీడు నియోజకవర్గంలో 2,38,981 మందికి గాను 2,22,381 మందికి, కైకలూరు నియోజకవర్గంలో 2,05,604 మందికి గాను 1,87,784 మందికి, దెందులూరు నియోజకవర్గంలో 2,24,013 మందికి గాను 1,83,368 మంది ఓటర్ల కు ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి చేశారన్నారు. ఓటరు స్లిప్పులో క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ఓటరు ఇన్ఫర్మేషన్ స్లిప్పు ద్వారా ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్, రాష్ట్రం, జిల్లా పేరు, నెంబరు, హెల్ప్ లైన్ నెంబరు వంటి ముఖ్యమైన సమాచారాన్ని పొందగలరు.


నేటి దినపత్రిక సూర్య 17వ వసంతంలోకి
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,7 మే 2024




# కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో ఈవిఎం కమిషనింగ్

### - ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్లతో ఈవియం కమిషనింగ్ జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. సోమవారం చింతలపూడి వ్యవసాయ మార్కెటింగ్ యార్డ్‌లో నిర్వహిస్తున్న నెం.68 చింతలపూడి అసెంబ్లీ సంబందించి ఈవియం కమిషనింగ్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి టేబుల్ వద్దకు వెళ్లి ఈవియం కమిషనింగ్‌అమర్చే విధానాన్ని గమనించారు. ఈవియం లో బ్యాలెట్ అమర్చిన తరవాత సీల్ వేసే విధానాన్ని పరిశీలించారు. కమిషనింగ్ పూర్తయిన ఈవియంలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచే విధానాన్ని పరిశీలించారు.ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్దుల ప్రతినిధుల సమక్షంలోకమిషనింగ్ సక్రమముగా జరుగుతున్నది లేనిది పోటీలోవున్న అభ్యర్దుల ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు ప్రక్రియ ఏ సమయంలో ప్రారంబించారని రేపటి రోజున త్వరగా ప్రారంబించి త్వరిత గతిని పూర్తి చెయ్యాలని చింతలపూడి రిటర్నింగ్ అధికారి, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కె.అద్దయ్యను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కమిషనింగ్ ప్రక్రియలో ఎటువంటి లోపాలు లేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని,ఈవియం కమిషనింగ్ లో సాంకేతిక సమస్యలొస్తే సంబందిత ఈవియం టెక్నీషియన్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏ ఆర్ ఓ జోజి, డ్వామా పిడి ఏ.రాము,రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ టైటిలింగ్ చట్టంపై చంద్రబాబు అసత్య ప్రచారం

### తన కుమారుడు,ఎంపీ అభ్యర్థి సునీల్ కారుపై రాళ్లదాడి ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసినా వైఎస్‌ఆర్సిపి విజయాన్ని ఆపలేరు



**తణుకు,మేజర్ న్యూస్:**ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై చంద్రబాబు, లోకేష్ దుష్ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరు వెంకట నాగేశ్వరరావు ఆరోపించారు. సోమవారం తణుకులో ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ 2019లో అసెంబ్లీలో మంచి యాక్ట్ అంటూ పయ్యావుల కేశవ్ మాట్లాడారని, దీనిని చంద్రబాబు గుర్తుపెట్టుకోవాలని అన్నారు.
మీరు మనుషులేనా అంటూ మీరు దాచుకో, దోచుకో అన్నట్లుగా మాట్లాడుతున్నారని మంత్రి అన్నారు. ప్రతిరోజు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పైన, వైసీపీ ప్రభుత్వం పైన, ఎక్కడ ప్రచారానికి వెళితే అక్కడ ఉన్న శాసనసభ్యుల పైన నిందా రోపణలు చేస్తున్నారని, నిర్విరామంగా బురద జల్లే కార్యక్రమం చేస్తున్నారని పేర్కొన్నారు. అసత్య ప్రచారం చేసే మిమ్మలి అందరిని చట్ట ప్రకారం శిక్షించి జైల్లో వేయాలని మంత్రి కారుమూరి ఆగ్రహం వ్యక్తం చేశారు.మీరు దొంగలు కన్నా దొంగలుగా తయారు అయ్యారని,నెల్లూరులో నువ్వు మాట్లాడిన తీరు ఇదేనా, నాపై కూడా మాట్లాడుతూ దినం, తద్దినం అంటున్నావ్ అని చంద్రబాబును ఉద్దేశించి మంత్రి వ్యాఖ్యానిం చారు .నువ్వు సిగ్గు వదిలేసావ్, చంద్రబాబు అనేవాడిని మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలని ఆయన డిమాండ్ చేశారు.సోషల్ మీడియా వేదికగా రాంగ్ పబ్లిసిటీ చేస్తున్నార ని,ఏలూరులో నా కుమారుడుపై టీడీపీ వాళ్ళు ఓడిపోతున్నారని తెలిసి దాడులు చేస్తున్నారని, ప్రచారంలో తిరుగుతున్న ఎంపీ అభ్యర్థి కారుమూరు సునీల్ కారుపై పై రాళ్ల దాడి చేశారని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే జన్మభూమి కమిటీలు చెప్పినట్లుగా చేస్తారని చంద్రబాబు కపట నాటకలు ఆడుతున్నాడని, ప్రజలు టీడీపీ మేనిపెస్టోను మడిచి బుట్టలో వేశారని కారుమూరి అన్నారు. ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా, ఎన్ని దాడులు చేసినా, అసభ్య పదజాలంతో దూషించినా రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, ఓటమి భయంతోనే అసంధర్భ ప్రేలాపనలు పేలుతున్నారని, ఈ ఎన్నికల్లో విజయం వైఎస్ఆర్ సీపీ దేనని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ ఎన్నిక అవుతారని మంత్రి అన్నారు.

## వైసీపీకి రాజీనామా చేసి టిడిపిలో చేరిన బీసీ నాయకుడు చిన్నిమిల్లి



**పాలకొల్లు,మేజర్ న్యూస్** : పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సభ్యుడు, బీసీనాయకుడు, వైసీపీ సీనియర్ నాయకుడు చిన్నిమిల్లి గణపతి రావు వైసీపీకి రాజీనామా చేసి టిడిపిలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు ఆహ్వానించారు, ఆయనతోపాటు లంకలకోడేరు వెదుళ్ళ పాలెం కు చెందిన న్యాయవాది కొండేటి శ్రీనివాసు, పట్టణ 17వ వార్డుకు చెందిన చినిమిల్లి లక్ష్మణరావు, చినిమిల్లి గణ తదితరులు భారీ సంఖ్యలో టిడిపిలో చేరారు .స్థానిక ఎమ్మెల్యేకార్యాలయంలో అభినందించారు,ఈసందర్భంగా ఇరువురు మాట్లాడుతూ సేవాతత్వంగలగణపతి రావు, శ్రీనివాసులు పార్టీలోకి చేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.చినిమిల్లిగణపతి మాట్లాడుతూ అధికారంలోకి రాబోయే చంద్రబాబు నాయుడువాలంటీర్‌వ్యవస్థను కొనసాగిం చడంతో పాటు జీతమును 10వేలు పెంచుతానని చెప్పినందున వాలంటీర్లంతా అధికార పార్టీకి కొమ్ము కాయకుండా ప్రజలకు సేవ చేసే విధంగా పనిచేయాలనికోరారు.ఈ కార్యక్రమం లో టిడిపి పట్టణ అధ్యక్షుడు జీవి, రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి బాబు, నాయకులు వల్లభు శ్రీనివాస్, మల్లంపల్లి పకీర్ బాబు, పొట్నూరి శ్రీనివాస్, జగ్గు రోతు రాంబాబు, వట్టం గణేష్, గాది వెంకన్న, నార్ని ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియా అభ్యర్థులను గెలిపించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్నా, రాష్ట్రానికి మేలు జరగాలన్నా కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో దానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తున్న తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,జనసేన పార్టీలను ఓడించాలని మాజీ మంత్రి,రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక స్ఫూర్తి భవన్ లో ఇండియా వేదిక అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి మనవ కృష్ణ చైతన్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రానికి 10 సంవత్సరాలు ప్రత్యేక హోదా వెనుకబడిన ప్రాంతానికి నిధులు ఇస్తామని చెప్పిన మాటకు ఏమాత్రం కట్టుబడని బిజెపి రాష్ట్రాల హక్కుల లో కిచోరబడి చట్టాలు చేస్తున్న పరిస్థితి దేశంలో ఉందని, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదాని,అంబానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి కే ఎల్ రావు కుమారుడు కె విజయ రావు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న నోట్ల రద్దు జిఎస్టి నిర్ణయాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కూలిపోయిందని, 45శాతంసూక్ష్మపరిశ్రమలు మూతపడ్డాయని, లక్షలాదిమంది ఉపాధి కోల్పోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి బండ్ల శ్రీనివాస్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్, రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సిహెచ్ ఝాన్సీ, భారత్ బచావో నాయకులు గుబ్బల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు, సిపిఎం నగర కార్యదర్శి పి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గవరం మాజీ సర్పంచ్ వెలిది నాగబాబు తెలుగుదేశంలో చేరిక

**టీ.నర్సాపురం మేజర్‌న్యూస్** : టి నర్సాపురం మండలంలోని కె. జగ్గవరం మాజీసర్పంచ్, వైసీపీ నేత వెలిది నాగబాబు సోమవారం ఏలూరులోని ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గత ఐదేళ్లలో అటు పోలవరం నియోజకవర్గంలోనూ,ఇటుజిల్లాలోనూ వైసీపీ ప్రభుత్వం చెప్పుకోదగినఅభివృద్ధి కార్యక్రమాలు చేయలేదని, అందువల్ల తాను వైసీపీని వీడి తెలుగుదేశంలో చేరానన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రాజధాని ఏర్పాటు వంటిముఖ్యమైన కార్యక్రమాలు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే సాధ్యమని తాను నమ్ముతున్నానని అన్నారు.జగన్ ప్రభుత్వంలోతన అనుచరులకు కూడాఏమీ అభివృద్ధి కార్యక్రమాలు చేయలేకపోయాననినాగబాబు పేర్కొన్నారు .అందువల్ల తన అనుచరులు, జిల్లాలోని తన అభిమానుల సలహాల మేరకు తాను తెలుగుదేశం పార్టీలో చేరానని వివరించారు. ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్,కూటమి పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి చెర్రీ బాలరాజు విజయానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# 8,9 తేదీలలో పిఓలు,ఏపీవోలు శిక్షణ

### - జిల్లా కలెక్టరు,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్



**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాలో 7 నియోజకవర్గాల ఆర్వోలతో సోమవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ విజయవంతం అయిందని, ఇదే స్ఫూర్తితో 2వ రోజు విజయవంతం అయ్యేలా చూడాలని ఆర్వోలకు సూచించారు. ఎన్నికల విధులలో ఉన్న ప్రతి అధికారి, సిబ్బంది తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ను నూటికి నూరు శాతం సద్వినియోగం చేసుకోవాలన్నారు.
జిల్లాలో అన్ని నియోజక వర్గాలలో 8,9 తేదీలలో పిఓలు,ఏపీవో లు శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలన్నారు.2వ రోజు పోస్టల్ బ్యాలెట్‌కు పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది ఎక్కువ మంది వచ్చే అవకాశంఉన్నందున అందుకు అనుగుణంగా త్వరితగతిన పోస్టల్ బ్యాలెట్ ఓటును వేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాక్ పోలింగు నిర్వహించేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులు,వివిధ పార్టీల ప్రతినిధులకు వారికున్న సందేహాలనునివృత్తిచేయాలనిఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా జరిగేలా ప్రతిఒక్కరుప్రత్యేకదృష్టి పెట్టి సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కరరావు,సిపివో యం.మోహన రావు,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు,ఈడియం యం.కిరణ్, డిఐవో బి.బాలయ్య, ఎలక్షన్స్ సూపర్డెంటు సి.హెచ్.దుర్గా ప్రసాదు, డిప్యూటీ తహాశీల్దారు యం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌టి తనిఖీల్లో రూ.1,01,500 నగదు స్వాధీనం

### - ఉంగుటూరు ఆర్వో ఎన్ఎస్‌కె.ఖాజావలి



**ఉంగుటూరు,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలవుతున్న క్రమంలో ఏలూరు జిల్లా ఉంగుటూరు నియోజకవర్గంలో అధికారులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఉంగుటూరు నియోజక వర్గ ఎన్నికల అధికారి,ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె.ఖాజావలి వెల్లడించారు. సోమవారం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ఉంగుటూరు నియోజకవర్గం గణపవరంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ జరిపిన తనిఖీల్లో రూ.1,01,500 రూపాయల నగదు సిజ్ చేసినట్లు ఆయన తెలిపారు. స్వాధీన పరచుకున్న నగదును స్ట్రాంగ్ రూమ్ లో అప్పగించడమైనదన్నరు. నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ప్రచార హోరు...వైసీపీ జోరు





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజక వర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టుకు ఎక్కడికి వెళ్ళినా జేజేలు పలుకుతూ ముందుకు సాగుతున్నారు. పిఅండ్‌టి కాలనీలోని స్కేటింగ్ పార్కు వద్ద జనసేన కు చెందిన మహిళ నాయకురాలు ముళ్ళపూడి కనకదుర్గ భారీగా మహిళలతో ఊరేగింపుగా వచ్చి మంత్రి కొట్టు సత్యనారాయణ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు పార్టీకండువావేసిమంత్రికొట్టుసాదరంగాపార్టీలోకి ఆహ్వానించారు. ఏడవ వార్డు రాకెట్ పార్కు వద్దకు పట్టింపాలెం గ్రామానికి చెందిన జనసేన నాయకుడు బంగారురాజు నాయుడు మంత్రి కొట్టు సమక్షంలో వైసీపీలో చేరారు. 10వ వార్డు పాతూరు లోని చిన్న బలుసులమ్మ గుడి వద్దకుమహిళలు,యువకులుమంత్రికొట్టుకుస్వాగతంపలికారు. పాతూరులో రైతు నాయకులు కర్రి సీతారామయ్య ఇంటికి మంత్రి కొట్టు తో పాటు మాజీ ఎమ్మెల్యే ఈలి నాని, పాతూరు ప్రముఖులు రావుల శంకరం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు, కొట్టు నాగేంద్ర వెళ్లి పలకరించారు.12 వ వార్డు వినాయకుడి గుడి సెంటర్, 11వ వార్డు సత్యవతి నగర్ బోర్డు వద్ద ప్రసంగించారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయావార్డులుఇన్చార్జిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రచారంలో వేగం పెంచిన ముదునూరి శారదా వాణి



**నర్సాపురం,మేజర్‌న్యూస్** :ప్రజలందరి ఆశీర్వాదం తీసుకుంటూ, చేసిన అభివృద్ధిని వివరిస్తూ,అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ,కరపత్రాలను పంచుతూ గడప గడపకు ఉదయం నుండే ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాద్ రాజు సతీమణి శారదా వాణి.చేసిన అభివృద్ధిని చూసే ఓటేయండి.గత ప్రభుత్వాలకు ఈ ప్రభుత్వానికి వ్యత్యాసంగమనించండి.అని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. సోమవారం పట్టణం లోని 16వ వార్డు ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచార కార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ నర్సాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనతో శక్తి వంచన లేకుండా ఈ ఐదేళ్లు కృషిచేసి అనేక పనులు పూర్తి చేశారని, మరికొన్ని పనులు పూర్తి చేయవలసి ఉందని, మరొకసారి అవకాశం ఇచ్చి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తన భర్తకు అవకాశం ఇవ్వాలని శారద వాణి కోరారు. ఆమె వెంట వైసీపీ మహిళా నాయకులు కార్యకర్తలతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ పాల్గొన్నారు.

# జగన్ పాలనలో ఫించనుదారులకు అవస్థలు : చింతమనేని ప్రభాకర్



**పెదవేగి, మేజర్ న్యూస్:** వృద్దాప్యంలో అండగా ఉండాల్సిన ప్రభుత్వమే ఫించనర్లను ఇబ్బందులకు గురి చేసి, ప్రశాంతంగా సాగే వారి జీవన స్థితి గతులు తారుమారు చేసిందని దెందులూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ అన్నారు.సోమవారం సాయంత్రం దుగ్గిరాల లో కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ను అఖిలభారత రాష్ట్ర పెన్షనర్ల సంఘం మాజీ నాయకులు కలిశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్లకు జగన్ పాలనలో ఎదురవుతున్న అవస్థలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ రూపొందించిన కర పత్రాలను చింతమనేని ప్రభాకర్ కి అందచేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉన్న తెలుగు దేశం పార్టీ, జనసేన భారతీయ జనతా పార్టీ కూటమి ని గెలిపించి, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలి అని ఓటర్లకు అఖిలభారత రాష్ట్ర పెన్షనర్ల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యన్ జి ఓ సంఘం మాజీ అధ్యక్షుడు జి. పూర్ణచంద్రరావు పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులను పెన్షన్లను సామాన్య ప్రజానీకాన్ని నడ్డి విరిచిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.
దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ని, ఏలూరు పార్లమెంటు తెలుగు దేశం పార్టీకి చెందిన అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ నీ, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఒకటో తేదీన పెన్షన్ రాక టెన్షన్ పడుతూ పదో తేదీ నుండి 20వ తేదీ వరకు ఎదురు చూస్తున్న పెన్షనర్లను ఈ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లకు చెల్లించవలసిన పి ఆర్ సి, డి ఎ లు జిపిఎఫ్ మెడికల్ బిల్లులు ఇవ్వకుండా ఉన్న మొత్తం బకాయిలు 30 వేల కోట్ల రూపాయలు ఉన్నాయని అన్నారు. 12.50 లక్షల కోట్ల రూపాయలు ఎస్సీ ఎస్టీ బీసీలకు 2.5 కోట్ల రూపాయలు ఇచ్చానని తనే చెప్పిన జగన్ మోహన్ రెడ్డి మిగిలిన 10 లక్షల కోట్లు ఎవరి జేబులోకి వెళ్లాయని సూటిగా ప్రశ్నించారు. ప్రతి పౌరుడు పై రెండు లక్షలు అప్పు తెచ్చి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలకు పట్టం కట్టేరని ఎద్దేవ చేశారు పరిశ్రమల రాక యువత ఉద్యోగ అవకాశాలు లేక అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు రాష్ట్రంలో పరిశ్రమల లేక ఉపాధి అవకాశాలు లేక భవన నిర్మాణ కార్మికులు వలసలు వెళ్లారని అన్నారు సామాన్యులకు అధిక ధరలు పెంచి నడ్డి విరిసిన ప్రభుత్వం జగన్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు 175 అసెంబ్లీ స్థానాలు 25 పార్లమెంటు స్థానాలు టిడిపి బిజెపి జనసేన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు గురవయ్య మాట్లాడుతూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఎస్సీ ఎస్టీ సప్లైన్ను చట్టబద్ధత కల్పించి ఎస్సీ ఎస్టీ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అయితే ఆ నిధులను జగన్మోహన్ రెడ్డి మళ్లించి దళితులను వంచించారని అన్నారు అంబేద్కర్ విదేశీ విద్యను నిధులు పెంచుతున్నామని చెప్పి దళిత విద్యార్థులను వంచించారని అన్నారు. దళితులకు అందవలసిన 27 సంక్షేమ పథకాలను చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని జగన్మోహన్ రెడ్డిని దళితులంతా ఓడించి వైసిపి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు విజ్ దం చౌదరి మాట్లాడుతూ ప్రశ్నించే ఉద్యోగులపై అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేసిన జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాలని అని ఓటు అనే ఆయుధంతో అరాచక పాలన బుద్ధి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో గురవయ్య- (ఆంధ్రప్రదేశ్ సచివాలయ సంఘం మాజీ అధ్యక్షుడు), విజ్దమ్ చౌదరి (ఆంధ్రప్రదేశ్ యన్ జి ఓ సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ యన్ జి ఓ సంఘం మాజీ అధ్యక్షుడు) బి. చిరంజీవి, (మాజీ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ యన్ జి ఓ సంఘం, మాజీ ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు, సహా పలువురు ఫించన్ దారుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

## 30వ వార్డులో మన కోసం మన నాయకర్



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 30వ వార్డులో సోమవారం మనకోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ వారి కుటుంబ సభ్యులు జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శిచాగంటి మురళీకృష్ణ(చిన్న) తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నిర్వహణకార్యదర్శికొవ్వలి యతిరాజ మోహన్ నాయుడులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో వర్ధనపు ప్రసాద్, జక్కంబాబ్జీ, జక్కం శ్రీమన్నారాయణ, పాలూరి బాబ్జీ, చంటి చిన్న, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, కొల్లాబత్తుల నరసింహారావు, వడ్డి ఆకేష్, కర్రిపోతుల ఏసు రత్నం, బుడితి వెంకటేశ్వరరావు, అజ్జరాలసత్యరాజునియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులతో పాటుపెద్దఎత్తునమహిళలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
పశ్చిమ గోదావరి
మంగళవారం
7 మే 2024
2

# టిడిపి నుండి వైసీపీలో చేరిక



**ఏలూరు, మేజర్ న్యూస్:** ముస్లింల సంక్షేమం, వారి ప్రాంతాల అభివృద్ధి, స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కల్పించిన 4 శాతం ముస్లిం రిజర్వేషన్లు అమలు చేసే జగన్ మోహన్ రెడ్డికి అండగా అందరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తు పై వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని, మాజీ ఉప ముఖ్య మంత్రి ఆళ్ల నాని కోరారు. సోమవారం శ్రీరామ్ నగర్ క్యాంప్ కార్యాలయం వద్ద తంగేళ్లమూడి బడా మహల్ ప్రాంత నుండి ఎండీ . అబుల్లా,ఎండీ సిరాజ్ ఆధ్వర్యంలో 100 మంది తెలుగుదేశం పార్టీని వీడి వైస్సార్. కాంగ్రెస్ పార్టీ లో ఆళ్ల నాని సమక్షంలో చేరారు. వీరిలో మహిళలు అధిక సంఖ్య లో వున్నారు. చేరిన వారికి ఆళ్ల నాని ఖండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# కొవ్వలిలో కూటమి అభ్యర్థుల రోడ్‌షో



**దెందులూరు,మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రచారం రోడ్ షోలో భాగంగా సోమవారం కొవ్వలి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా దెందులూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్, జనసేన పార్టీ ఇంచార్జ్ ఘంటసాల వెంకట లక్ష్మి , ఏలూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పుట్టా మహేష్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నుండి తెలుగు దేశం పార్టీలోకి చేరికలు జరిగాయి. వారిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

# ముదిరాజ్ కులస్తులు జగనన్నకు మద్దతివ్వాలి

## ఎమ్మెల్యే అభ్యర్థి గ్రంధి శ్రీనివాస్‌ని,ఎంపీ అభ్యర్థి ఉమాబాలను గెలిపించండి

**భీమవరం,మేజర్‌న్యూస్:** భీమవరంఅసెంబ్లీపరిధిలోని నందమూరు గరువు గ్రామంలో ఉన్న ముదిరాజ్ కులస్తుల ఆత్మీయ సోమవారం సమావేశంజరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న మాట్లాడుతూ ఆధునిక చరిత్రలో ముదిరాజ్ కులస్తులు సైనిక సైన్యాన్ని నడిపించినటువంటి సామాజిక వర్గం అన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి అందులో లిముదిరాజ్ కులస్తులకు ఒక కార్పొరేషన్ చైర్మన్గా నెల్లూరు జిల్లాకు చెందిన నారాయణస్వామి ని, 12 మంది డైరెక్టర్లను నియమించి రాజకీయ గుర్తింపుని కల్పించింది సీఎం జగన్మోహన్ రెడ్డి ఒక్కరేనని అన్నారు. నాలుగు సంవత్సరాల వ్యవధి లో మన ముదిరాజ్ కులస్తులకు, అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వాహన మిత్ర, వైయస్సార్ చేయూత, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, వైఎస్ఆర్ 0 వడ్డీ వంటి తదితర సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిదారుల సంఖ్య



6,50,899 మంది అని వీరన్న వివరించారు. అందుకు కృతజ్ఞతగా మే 13 వ తారీకు జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో భీమవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా గ్రంధి శ్రీనివాస్‌ని, ఎంపీ అభ్యర్థి, బలహీనవర్గాల ప్రతినిధి గూడూరి ఉమా బాలను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ నాయకులు ముద్రగడ ఏసు , సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షులు చుండూరు ముసాలియ్య , గ్రామ సర్పంచ్ మేకల వెంకట చలపతిరావు , ఎంపీటీసీ సభ్యులు పులగం గున్నయ్య , వైస్ ప్రెసిడెంట్ కుంచె కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తొలి రోజు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ విజయవంతం

## - జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్

**భీమవరం,మేజర్‌న్యూస్:** భీమవరంఎస్ఆర్‌కెఆర్‌ఇంజనీరింగ్ కళాశాలలో భీమవరం,ఉండినియోజకవర్గాలకు సంబంధించి ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను సకాలంలో వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను చేయించడం అత్యంత కీలకమన్నారు. జిల్లాలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ కు 13,854 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని,సోమవారం నిర్వహించిన ఓటింగ్‌లో 7,540 మంది ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గాలవారీగా 56 ఆచంటలో 1,483 మంది దరఖాస్తు చేసుకోగా 855 మంది,57 పాలకొల్లు నియోజకవర్గంలో 2,021 మందికి గాను 1,357 మంది, 58 నరసాపురం నియోజకవర్గంలో 1583 మందికి గాను 888 మంది,



59 భీమవరం నియోజకవర్గంలో 2,781 మందికి గాను 1,295 మంది,60 ఉండి నియోజకవర్గంలో 1,625 మందికి గాను 1,034 మంది,61 తణుకు నియోజకవర్గంలో 2,156 మందికి గాను 1,138 మంది,తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 2,011 మందికి గాను 973 మంది ఓటు హక్కును వినియోగించడం జరిగిందని తెలిపారు. ఏదైనా కారణం చేత మే 6, 7 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోనని వారు మే 8 9 10 11 తేదీలలో సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## సత్య సాయి కాలనీ, నాగరాజు పేటలో కాంగ్రెస్ ప్రచారం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలుకులూరి అర్జున్ రావు , ఇంటింట ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు మన రాహుల్ గాంధీ వాగ్దానం చేశారు. ప్రభుత్వం వచ్చిన వెంటనే ఫస్ట్ సంతకం ప్రత్యేక హోదాపై పెడతానని చెప్పారని ఏడో తారీఖు కార్యక్రమంలో నరసాపురం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేబిఆర్ నాయుడు పాల్గొంటున్నారు, ఈ కార్యక్రమంల వామపక్షాలు కూడా కలిసి వస్తున్నట్లు తెలిపారు,

## కొనసాగుతున్న ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ



**నూజివీడు, మేజర్ న్యూస్** :ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చేపట్టిన ఈవిఎం, కమిషనింగ్ ప్రక్రియను సోమవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్ ఏ రామన్ పరిశీలించారు. నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని 286 పోలింగ్ స్టేషన్లకు ఉపయోగించబడే ఈవిఎంల సిద్ధంచేసే ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న సారథి ఇంజనీరింగ్ కళాశాల లోని స్ట్రాంగ్ రూం ను ఆయన పరిశీలించారు. ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధింత సిబ్బందికి ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ వివరాలను నూజివీడు రిటర్నింగ్ అధికారి,ఆర్డీవో వై.భవానీ శంకరీ ఎన్నికల సాధారణ పరిశీలకులకు వివరించారు.

## తాను ఎమ్మెల్యేగా ఏం చేశానో ప్రజలకు తెలుసు: మాజీ మంత్రి రంగనాథరాజు



**పెనుగొండ, మేజర్‌న్యూస్:**తాను ఎమ్మెల్యేగా ఏంచేశానో ప్రజలకు తెలుసని మాజీ మంత్రి ,ఎమ్మెల్యే రంగనాథరాజు అన్నారు .తూర్పు పాలెం క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూపితాని సత్యనారాయణ, ఎంపి అభ్యర్థి భూపతిరాజు శ్రీనివాసవర్మ తనపై విమర్శలు చేయటం సరికాదనీ,భీమవరంలో కౌన్సిలర్ గా కూడా సరిపోని శ్రీనివాసవర్మ తనపై విమర్శల చేయడం విడ్డూరంగా ఉందన్నారు. పితాని 6 సార్లు పోటీ చేస్తే 3 సార్లు గెలిచారు. ప్రజలకు ఏం చేశారు పితాని. భూములు దోచేశానని సోషల్ మీడియాలో నాపై ప్రచారం నడుస్తుంది. నిరూపించే దమ్ము వుందా,ఎనిమిది రాష్ట్రల్లో తనకు వ్యాపారాలు వున్నాయనీ,దోచుకునే దారిద్ర్యం తనకు లేదన్నారు. అయోధ్య లంకలో ఇసుక అక్రమంగా తరలించింది పితాని అని రంగనాధ రాజు అన్నారు.

## పల్లెల్లో జోరుగా కూటమి ప్రచారం



**పెంటపాడు, మేజర్ న్యూస్:** ఐదవ రోజు ఆకుతీగపాడు గ్రామములో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి అభ్యర్థి అయిన బొలిశెట్టి శ్రీనివాస్ ని గెలిపించవలసినదిగా కోరుచూ ప్రచారం చేశారు. నరసాపురం పార్లమెంటు అభ్యర్థి భూపతి రాజు శ్రీనివాస వర్మ ను గెలిపించవలసినదిగా ఆగుతీగపాడు గ్రామంలో గడపగడపకి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఆకుతీగపాడు గ్రామానికి ఇన్చార్జి ధనరాజ్ కస్పా పెంటపాడు సర్పంచి పీతల సత్యనారాయణతదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కోటదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏలూరు నియోజకవర్గానికి సంబంధించిన 213 పోలింగ్ కేంద్రాల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల స్ట్రాంగ్ రూమ్‌లో నిర్వహిస్తున్న ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. బ్యాలెట్ యూనిట్‌పై బ్యాలెట్ షీట్‌ను సిద్ధంచేయడానికిసీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈవిఎంల కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయపార్టీల అధ్వర్యంలో మాక్ పోల్ నిర్వహించి వాటి పనితీరును పరిశీలించాలన్నారు. సెక్టార్ ఆఫీసర్లు తమ విధి నిర్వహణలో ఎటువంటి తప్పిదాలకు తావులేకుండా



అత్యంత బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో వారికిచ్చిన సూచనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. వీరి వెంట ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యం.ముక్కంటి, జడ్పీ సీఈవో కె.సుబ్బారావు,తహశీల్దార్ మురార్జి తదితరులు ఉన్నారు

## మొదటిరోజు 888మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓట్లు ఆర్డీవో అచ్యుత అంబారీష్



**నర్సాపురం, మేజర్ న్యూస్:**సార్వత్రిక ఎన్నికలు 58 నరసాపురం నియోజకవర్గం సంబంధించి సోమవారం స్థానిక వై ఎన్ ఎం కళాశాల బి ఈ డి కాలేజ్ తరగతి గదుల్లో జరిగిన పోస్టల్ బ్యాలెట్ ను 888 మంది ఎన్నికల సిబ్బంది వినియోగించుకున్నారని నరసాపురం ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి ఎం అచ్యుత అంబారిష్ చెప్పారు. 7, వ తేదీ మంగళవారం ఫెసిలిటేషన్ సెంటర్లో ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవచ్చని అన్నారు. మొత్తం 15 83 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. ఈ రెండు రోజుల్లో పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకొని వారు ఈనెల 8,వ తేదీ బుధవారం నుండి 11,వ తేది శనివారం వరకు నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటుచేసి ఫెసిలిటేషన్ సెంటర్ యందు పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకోవాలని ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి ఎం అచ్యుత అంబారిష్ పేర్కొన్నారు. ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు.

## ఆచంటలో మరోసారి వైసిపి జండా ఎగరడం ఖాయం



**పెనుగొండ, మేజర్ న్యూస్:**చంద్రబాబు మాటలకు మోసపోతే రాష్ట్రంలో తిరిగి జన్మభూమి కమిటీలకు పేదప్రజలు బలికావాల్సి వస్తుందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి చెరుకువాడ శ్రీరంగనాథరాజు హెచ్చరించారు. సోమవారం పెనుగొండలో బస్టాండ్ సెంటర్,చింతగింజలవారి వీధి, రెల్లి వీధి, గుబ్బల గూడెం, జిలం చెరువు, ఇందిరా శాంతి నగర్, మారేమ్మ గూడెం, దొంగ గూడెం, శాంతి నగర్‌ల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. పేదలకు సంక్షేమ పథకాలు నేరుగా ఎటువంటి పైరవీలు లేకుండా పారదర్శకంగా అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ, వలంటీరు వ్యవస్థలను తీసుకువచ్చారన్నారు. దీంతో ఎవరి చుట్టూ తిరగకుండా పథకాల లబ్ధి నేరుగా పేదల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. అయితే,చంద్రబాబు, కూటమి నాయకులు పెన్షనర్లను ఇబ్బందులు పాలు చేశారన్నారు. నియోజకవర్గంలో పితాని కులసంఘాలను బెదిరిస్తున్నారని విమర్శించారు. ఓటమి కళ్లముందుకు కనిపిస్తుంటే నిద్రపట్టక పితాని దుష్ప్రచారాలు చేస్తున్నారనిఅన్నారు. ఎన్ని చేసినా ప్రజలకు వాస్తవాలు తెలుసునని, ఆచంట నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ మరోసారి జెండా ఎగురవేయబోతుందన్నారు.

# వైసిపి విధానాల వల్ల రాష్ట్రం 10 లక్షల కోట్లు అప్పులో ఉంది

## బలిజ కాపు సౌత్ ఇండియా కన్వీనర్ దాసరి రాము

**నరసాపురం,మేజర్‌న్యూస్:**ఏప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, బలిజ కాపు సౌత్ ఇండియా కన్వీనర్ దాసరి రాము అన్నారు. సోమవారంపట్టణంలోనిజనసేన కార్యాలయం లో పాత్రికేయులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి రాము మాట్లాడుతూ సంపద సృష్టించకుండా అప్పులు చేసి పథకాలు ఇస్తూ పోతే రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకు పోతుందన్నారు. వైసిపి చేతకాని విధానాల వల్ల రాష్ట్రం 10 లక్షల కోట్లు అప్పులు ఊబిలో కూరుకుపోయిందన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి లేదని, ఉపాధి లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలస పోయే పరిస్థితి తలెత్తుందన్నారు. ఇసుకను పక్క రాష్ట్రాలకు తరలించి వైసీపీ నాయకులు వేల కోట్లుదండుకుంటున్నారంటూఫైర్ అయ్యారన్నారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి మారాలంటే రానున్న ఎన్నికలలో కూటమిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రానున్న ఎన్నికల్లో నరసాపురం బిజెపి ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్ వర్మ, ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ ను గెలిపించాలనికోరారు. అన్ని వర్గాలకు అండగా జనసేన నిలుస్తుంద న్నారు. చుట్టుపక్క రాష్ట్రాలలో దొరకని మందు బ్రాండ్లు ఏపీలో దొరుకుతాయి అన్నారు. మళ్లీ రాష్ట్రం గాడిలో పడాలంటే కూటమి



ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. జనసేన పార్టీ అధికారం కోసం వచ్చిన పార్టీ కాదు ,సేవ చేయడం కోసం వచ్చిన పార్టీ అన్నారు .పేద కులాలు నుండి వచ్చిన పార్టీ జనసేన అన్నారు .వ్యతిరేక ఓట్లు చీల కూడదని టీడీపీ, జనసేన పార్టీ పొత్తు పెట్టుకుందన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళి కృష్ణ పిఠాపురం లో నెగ్గేది పవన్ కళ్యాణ్ అని ,పవన్ భారీ మెజారిటీతో గెలుపొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి సత్యనారాయణ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వర్ధనపు ప్రసాద్, మాదాసు కోటేశ్వరరావు గుబ్బల మార్రాజు,పోలిశెట్టి నళిని తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తా

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుడాల గోపి, ఉమా బాల

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** మండలంలో పూలపల్లి గ్రామం నందు వైఎస్ఆర్సిపి పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి గుడాల శ్రీహరి గోపాలరావు మాట్లాడుతూ మీ ఇంటి బిడ్డగా, మీలో ఒక్కడిగా పనిచేస్తా ఒక్క అవకాశం ఇవ్వండి. సమస్య మీది పరిష్కారం నాది అనే దిశగా పనిచేస్తాను, ఏ సమస్య వచ్చిన ఒక్క ఫోన్ కాల్ చెయ్యండి మీకు అందుబాటులో ఉంటానని వార్తలను అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో నర్సాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరు ఉమాబాల పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానంపాలకమండలి సభ్యులు, మాజీయమ్.యల్.సి.మేకాశేషుబాబు,వారి సతీమణి శశికళ,గుడాల గోపిసతీమణి మంగతాయారు గారు ,డీసీఎంస్ చైర్మన్‌యడ్లతాతాజీ,పాలకొల్లు మండలం



ఎంపీపీ చిట్టూరి కనక మహాలక్ష్మి ఏడుకొండలు ,జడ్పీటీసీ నడపన గోవింద రాజుల నాయుడు ,చెరుకూరి పండు రాజు ,జిల్లా యూత్ అధ్యక్షులు కుంచిపల్లి విన్ స్టన్ బాబు ,మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకర్ ,మండల గౌరవ అధ్యక్షులు మైల బత్తుల మైకేల్ రాజు ,రాష్ట్ర మహిళా కార్యదర్శి మద్దా చంద్రకల ,వైస్ ఎంపీపీ పడవల సునీల్, పూలపల్లి గ్రామ ఇంచార్జి దొమ్మేటి శ్రీను , దొమ్మేటి లోకేష్ , గంటా వెంకన్న ,ఉనికల శ్రీనివాస్ ,గుమ్మపు వర ప్రసాద్ ,చింతపల్లి సాయిబాబు జిల్లా యువజననాయకులుఅంగర రమేష్, వైయస్సార్సీపి సీనియర్ నాయకులు దేవరీపల్లి సత్తిబాబు ,చెరుకూరి సత్య వర్మ ,మేకాకనకదుర్గారావు,పితాని మురళి, దాసరి నాని ,తదితరులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తున్న జగనన్నకు మద్దతివ్వాలి : ఆళ్లనాని

**ఏలూరు, మేజర్ న్యూస్:** ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైసీపీ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఏలూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఆళ్ల నాని విజ్ఞప్తి చేశారు. 9వ డివిజన్ లోని జమాతుల్ ఖురేష్ మేక మాంసం వర్తక సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆళ్ల నాని మాట్లాడుతూ కబేలా ప్రాంతానికి ఎప్పుడు వచ్చినా తనపై ఆప్యాయంగా ప్రేమాభిమానాలు చూపిస్తున్నారని, ఇదే అభిమానం ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో చూపించాలన్నారు. మీకు ఏ సమస్య వచ్చిన పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి తనతో పాటు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ముస్లిం సోదరులకు ఆళ్ల నాని విద్యుత్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇలియాజ్ భాష, సబ్బన శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు



చిరంజీవిలు, ముస్లిం మైనార్టీ నాయకులు రియాజ్, మహమ్మద్ ఖైజర్, లంకపల్లి గణేష్, సంఘం ఎండి బాబుల్, ఎండి సలీం, ఎండి షాజహాన్, షేక్ మున్నా, ఎండి అజ్జు, ఎండి హాఫీ జలీ పాల్గొన్నారు.

## ఉద్యోగులకు తాయిలాలు? ప్రేక్షక పాత్ర పోషించిన అధికారులు!



**తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు పట్టణంలోని కోడే వెంకటరావు పురపాలక ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. అయితే ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపించాయి. వైయస్సార్ పార్టీ నేతలు కవ్వించే ప్రయత్నం చేయగా వాటిని జనసేన నేతలు దీటుగా బదులిచ్చారు. ఇదే క్రమంలో ఒక పార్టీ నాయకులు బహిరంగగానే డబ్బులు పంపకాలు మొదలుపెట్టారు. మాకు ఓటు వేయండి మీ చేతిలో 2,500 పెడతామంటూ పలువురు నేతలు ప్రభుత్వ ఉద్యోగులను ప్రలోభాలకు గురి చేశారు. సుమారు 1700 ఓటర్లు ఉండగా వారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు మూడు రోజులు అవకాశం కల్పించారు. ఈ క్రమంలో ఉద్యోగులకు గాలం వేసేందుకు రాజకీయ పార్టీలు పడరాని పాటలు పడ్డాయి. ఒక దశలో కొట్లాడుకునే పరిస్థితి రాగా పట్టణ ఎస్ఐ సుధాకర్ రెడ్డి వారిని వారించి పరిస్థితిని చక్కదిద్దారు.